క్లుప్తంగా

నిత్యావసర సరుకుల పంపిణీ



ఊట్కూరు: మండలంలోని గాంధీనగర్ వీధికి చెందిన మేస్త్రీ శ్రీకాంత్ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కూలిపోయింది. దీంతో నిత్యావసర సరుకులు మట్టిలో కలిసి తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ విషయం తెలుసుకున్న పదోతరగతి స్నేహితులు మంగళవారం నిత్యావసర సరుకులను అందించారు. అనంతరం బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. శ్రీనివాస్, బి. విఠోభ, వెంకట్‌రావు, రాజు, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

దామరగిద్ద: మండలంలోని వత్తుగుండ్ల నుంచి మంగళవారం ఉదయం ఆటోలో అక్రమంగా కర్ణాటకకు తరలిస్తున్న 7.20 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకున్నారు. ఎస్‌ఐ రాజు వివరాల మేరకు వెంకటేష్ అనే వ్యక్తి అధిక ధరకు విక్రయించేందుకు కర్ణాటకకు తరలిస్తున్నట్లు తెలపడంతో బియ్యాన్ని సీజ్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ ఆనంద్ పంచనామ నిర్వహించి వెంకటేష్‌పై కేసునమోదు చేసినట్లు తెలిపారు.

హిందీ ప్రచార సమితిలో విద్యార్థులకు పోటీలు



నారాయణపేట రూరల్: హిందీ దివస్ పురస్కరించుకొని పట్టణంలోని హిందీ ప్రచార సమితి ఆధ్వర్యంలో పాఠశాల, కళాశాల విద్యార్థులకు మంగళవారం ఉపన్యాస, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. వ్యాసరచనలో టెన్త్ విద్యార్థులు జాతీయ సమైక్యతలో హిందీ భాష పాత్ర, ఇంటర్ విద్యార్థులకు ప్రపంచంలో హిందీ భాషస్థానం, డిగ్రీ విద్యార్థులు హిందీ భాష ద్వారా పెరిగే ఉద్యోగ అవకాశాలు అనే అంశాలపై పోటీలు నిర్వహించారు. 207 విద్యార్థులు పాల్గొన్నారని హిందీ ప్రచార సమితి కార్యదర్శి అమర్నాథ్ కాంబ్లె తెలిపారు. సభ్యులు సుఖదేవ్ బసుదే, విఠాల్‌రావు చిల్లాల్, ఉపాధ్యాయులు శంకర్, లక్ష్మణ్, దీపక్, హెచ్. నర్సింహ, బాలకృష్ణ, అనురాధ, ఉజ్వాల, శివశంకర్, భాగ్యలక్ష్మి, సంజు, అనూజ, విజయలక్ష్మి, సుజాత పాల్గొన్నారు.

దాతలకు అభినందన

మక్తల్: పట్టణంలోని డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఉపయోగపడే మౌళిక వసతులు సౌకర్యాలు లేకపోవడంతో మక్తల్‌కు చెందిన న్యాయవాది డి తిమ్మన్న కళాశాలకు విరాళం అందజేశారు. దాదాపు బాక్స్‌లు, వాటర్ క్యాన్‌లు ఇప్పించారు. మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, మంతన్‌గోడ్‌కు చెందిన కాంట్రాక్టర్ మధుసూదన్‌రెడ్డి కలిసి రూ. 10వేల రూపాయాలు విలువల గల 20 కుర్చీలు అందజేశారు. డిగ్రీకళాశాల అభివృద్ధికి విరాళలు అందజేయడంతో దాతలను ప్రజలు అభినందించారు.

సద్వినియోగం చేసుకోవాలి



మరికల్: మండల వనరుల కేంద్రంలో ప్రతి మంగళవారం నిర్వహించే దివ్యాంగుల ఫిజియోథెరిఫీ తరగతులను వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని హెచ్‌ఎం రామ్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు.. పాఠశాలకు వస్తున్న దివ్యాంగుల విద్యార్థులకు ఫిజియోథెరపిస్టు ప్రీతిగౌడ్ వారికి ఫిజియోథెరిపీ చేయించారు. ఐఈఆర్పీలు హరిప్రసాద్, సీఆర్పీ శివ కుమార్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

గణనాథుడికి ఆర్టీఓ ప్రత్యేక పూజలు



నారాయణపేట: జిల్లా కేంద్రంలోని రవాణా శాఖ కార్యాలయంలో ఆర్టీఓ అడ్వైజర్స్ ఆధ్వర్యంలో మొట్ట మొదటిసారిగా ప్రతిష్ఠించిన మట్టి వినాయకుని రవాణా శాఖ అధికారి మేఘగాంధీ తో మట్టి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మక్తల్: పట్టణంలోని మణికంఠకాలనీలో మంగళవారం ఉదయం 11గంటలకు గంటలకు కాలనీవాసులు వినాయకుడికి ప్రత్యేకపూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం దాండియా నృత్యాలు చేశారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

దామరగిద్ద: అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణ చేస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు మంగళవారం రాత్రి పట్టుకున్నారు. ఎస్‌ఐ రాజు కథనం ప్రకారం మండలంలోని క్యాతన్‌పల్లి గ్రామానికి చెందిన ఈడిగి రాములు ట్రాక్టర్‌లో రాత్రి సమయంలో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా కాన్‌కుర్తి శివారులో పట్టుకున్నట్లు తెలిపారు. ఇసుక ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి ట్రాక్టర్ డ్రైవర్ రాములుపై కేసునమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

బడిలో భయం.. భయం

- శిథిలావస్థలో పాఠశాల భవనం
- వర్షాలకు ఉరుస్తున్న తరగతి గదులు
- పాఠశాలకు సెలవులు ఇచ్చిన ఉపాధ్యాయులు
- పట్టించుకోని అధికారులు, పాలకులు



ఆరు బయట పాఠాలు చెబుతున్న ఉపాధ్యాయురాలు





ప్రమాదకరంగా ఉన్న కృష్ణా మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల భవనం

కృష్ణా: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు భయం, భయంగా గడుపుతున్నారు. వర్షాల మూలంగా ఇప్పుడో అప్పుడో అన్నట్లు కూలడానికి సిద్ధంగా ఉంది. తరగతి గదుల్లో నీళ్ల కారుతూ పైన ఉన్న చెత్తు నుంచి సిమెంట్ రాలుతూ ఉన్నది. స్లాబ్ సిమెంట్ రాలిపడి ఇనుప చువ్వలు తేలాయి. గదుల్లో ఉండాలంటే ఉపాధ్యాయులు, విద్యార్థులు భయపడుతున్నారు. ఈ పాఠశాలలో ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు 62 మంది విద్యార్థులు ఉన్నారు. పాఠశాల భవనం కూలుతుందనే భయంతో చాలా మంది విద్యార్థులు పాఠశాలకు రావడం మానేశారు. మధ్యాహ్న భోజనం చేసే బియ్యం వర్షానికి తడిశాయి. పాఠశాలలో రికార్డులు, ఫర్నీచర్, వస్తువులు మొత్తం తడిసిపోయాయి. పాఠశాల బయటే విద్యార్థులకు పాఠాలు చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది.

పాఠశాల దుస్థితిపై జీహెచ్‌ఎం కిషోర్ కుమార్‌కు, ఎంఈఓ, ఎంపీడీఓ, డీఈఓలకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినా ఎలాంటి ప్రయోజనం లేదు. తక్షణమే పాఠశాలను ఇతర భవనంలోకి మార్చాలని కోరినా స్పందన లేదని ఉపాధ్యాయులు వాపోతున్నారు.

భవనం ప్రమాదకరంగా ఉంది

ప్రాథమిక పాఠశాల భవనం ప్రమాదకరంగా ఉన్నది వాస్తవమే. మాకు కేటాయించిన ఎమ్మార్సీ భవనంలోకి పాఠశాలను మార్చుదామని చూస్తున్నాం. కానీ ఎమ్మార్సీ భవనంలో ఎంపీడీఓ కార్యాలయం కొనసాగుతున్నది. వారు అక్కడ ఖాళీ చేసి చేసి పక్కనున్న రైతు వేదికలోకి మారితేనే పాఠశాలను ఎమ్మార్సీలోకి మార్చేందుకు అవకాశం ఉంటుంది. ఈ విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారికి తెలియజేశాం. త్వరలోనే పరిష్కారం చేస్తాం.

– జీహెచ్‌ఎం కిషోర్ కుమార్

తక్షణమే మార్చాలి



పాఠశాల భవనం ప్రమాదకర స్థితిలో ఉంది. తక్షణమే ఇక్కడి నుంచి ఇతర భవనంలోకి మార్చాలి. లేని పక్షంలో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని భయానక పరిస్థితి ఇక్కడ ఉంది. ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రతిరోజు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని గడుపుతున్నారు. ఇలా ఎన్ని రోజులు భయంతో ఉండాలి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

– తాయప్ప, హెచ్‌ఎం, కృష్ణా

క్రీడలతో మానసికోల్లాసం



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎస్‌ఐ మురారి

నారాయణపేట రూరల్ : నిత్యం ఆటలు ఆడటంతో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం లభిస్తుందని ఎస్‌ఐ మురారి అన్నారు. పట్టణంలోని మినీ స్టేడియం గ్రౌండ్‌లో మంగళవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ క్రీడా పోటీలను ఆయన జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో రాణించడం వల్ల గుర్తింపుతో పాటు, ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు పొందే అవకాశం ఉంటుందన్నారు. ఒలంపిక్స్ లో దేశ ఔన్నత్యాన్ని చాటిన నీరజ్ చోప్రా, దీప్తిలను ఆదర్శంగా తీసుకోవాలని క్రీడాకారులకు సూచించారు. జిల్లా కార్యదర్శి రమణ, కోచ్ జగదీష్, హారిక, సవిత, పీడీ రాకేష్, శ్రీధర్, రమణమ్మ, మహేష్, నవీన్, గణేష్ పాల్గొన్నారు.

ఇంకుడుగుంతలు నిర్మించుకోవాలి



మక్తల్: మండలంలోని ఆయా గ్రామాలోని ప్రభుత్వ పాఠశాల వద్ద ఇంకుడు గుంతలకోసం ఎంపీడీఓ రమేష్ భూమి పూజ చేసి పనులను ప్రారంబించారు. మంతన్‌గోడ్, సామాన్‌పల్లి గ్రామాల్లో పంచాయతీ కార్యాలయం వద్ద ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాల్లో ప్రతి ఇంటింటికీ ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని కోరారు. అనంతరం గొల్లపల్లిలో మాధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. ఏపీఓ శ్రీనివాసులు, హెచ్‌ఎం నర్సిరెడ్డి, విజయ్‌కుమార్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

కనీస వేతనం అమలు చేయాలి



మక్తల్‌లో వినతి పత్రం అందిస్తున్న ఆశా కార్యకర్తలు

మక్తల్: ఆశాకార్యకర్తలకు కనీస వేతనం అమలు చేయాలని యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకట్‌రాంరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కర్ని పీహెచ్‌సీలో డాక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అ మేరకు.. వారు మాట్లాడారు.. వారికి కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయాలని అన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. నాయకులు గోవిందురాజు, గోవిందమ్మ, ఇందిరమ్మ, అనిత, అమీనాబేగం, రసీద, సావిత్రమ్మ, సుజాత, వెంకటమ్మ పాల్గొన్నారు.

మాగనూర్: కేంద్ర ప్రభుత్వం ఎన్‌హెచ్‌ఎంకు ఆరు శాతం నిధులు పెంచి రెగ్యులర్ స్కీంగా కొనసాగించాలని ఆశలను కార్మికులుగా గుర్తించి కనీసం వేతనం రూ. 26 వేలు అమలు చేయాలని కోరుతూ మండలంలోని మెడికల్ అధికారి నాగజ్యోతికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆశవర్కర్స్ యూనియన్ నాయకులు శాంతమ్మ, పారిజాత, కృష్ణవేణి, అనంతమ్మ, రేణుక పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

మక్తల్: మండలంలోని చిట్యాలలో యూపీఎస్ పాఠశాలలో భవనాల కొరతతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈమేరకు.. మంగళవారం గ్రామస్తులు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో భవన నిర్మాణం చేపట్టాలని కోరుతూ.. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో చిట్యాల గ్రామస్తులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు వినతి

కృష్ణా: మండలంలోని కున్సి గ్రామానికి బదిలీపై వచ్చిన పంచాయతీ కార్యదర్శి స్వామినాథ్ మాకొద్దంటూ కున్సి గ్రామ ప్రజలు, పలు పార్టీల నాయకులు ఎంపీడీఓ జానయ్యకు మంగళవారం వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు నల్లెనర్సప్ప, అశోక్‌గౌడ్, హన్మంతు, సాయిబన్న, ధర్మప్ప, శ్రీనివాసులు, శరణప్ప, నర్సన్నగౌడ్, మహాదేవ్, దవలప్ప పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలేదీక్షలు

కృష్ణా: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆరురోజులుగా దళితులను అవమానించిన వ్యక్తిని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ దళిత సంఘాల ఆధ్వర్యంలో రిలే నిరహారదీక్షలు కొనసాగిస్తున్నారు. మంగళవారం ఆ సంఘం నాయకులు దీక్షకు మద్దతు తెలుపుతూ తమ పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. నాయకులు కృష్ణా, నాగేష్ , పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ



అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీ చేస్తున్న ఎంపీడీఓ రహ్మతుద్దీన్

మాగనూర్: మండల వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాలల్లో టీచర్లు లబ్ధిదారులకు, చిన్నారులకు పౌష్టికహారం సక్రమంగా అందించాలని ఎంపీడీఓ రహ్మతుద్దీన్ అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని గురువలింగంపల్లి, కొత్తపల్లి, తళంకేరి గ్రామాలలోని అంగన్‌వాడీ సెంటర్‌లు, పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని పరిశీలించారు. అనంతరం ఆయా గ్రామాల్లోని నర్సరీలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్‌వాడీటీచర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శికి వినతి



ఊట్కూరు: ఊట్కూరుకు చెందిన పశువులు పంట పొలాలను నాశనం చేస్తున్నాయని మంగళవారం గ్రామ కార్యదర్శి శ్రీనివాస్‌రావుకు వినతిపత్రం అందించారు. పలువురు పశువుల యజమానులు గేదెలు, ఆవులకు మేత వేయకుండా ఉదయం వేలలో వదిలివేస్తున్నారని, దీంతో అవి పంట నేరుగా వెళ్లి పంటపొలాల్లో పంటను నాశనం చేస్తున్నాయని ఆరోపించారు. పశువుల యజమానులపై జరిమానా విధించాలని వారు కోరారు. కార్యక్రమంలో రైతులు వీరేష్‌గౌడ్, కోటప్ప, సుధాకర్ రెడ్డి, వెంకటప్ప, వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మకు ఘన నివాళి



నారాయణపేటలో ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మక్తల్‌లో



కోస్గిలో..

నారాయణపేట రూరల్: జిల్లా కేంద్రంలో మంగళవారం రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ ఘనంగార వర్ధంతిని నిర్వహించారు. స్థానిక సెంటర్ చౌక్‌లో ఐలమ్మ చిత్రపటానికి పూజచేసి నివాళులు అర్పించారు. రజక సంఘం జిల్లా నాయకులు సాయిబన్నా, కడెంపల్లి రఘు మాట్లాడుతూ.. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లా కేంద్రంలో ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో కృష్ణ, నాగప్ప, వెంకటప్ప, సాయిలు, శేషు, బాల్‌రాజ్, రాజు, చంద్రకాంత్, చంద్రశేఖర్, లలితమ్మ, ఈరమ్మ, పద్మ పాల్గొన్నారు.

కోస్గి: తెలంగాణ కోసం సాయుధ పోరాటం చేసిన చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం రజక సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. స్థానిక శివాజీ చౌరస్తాలో ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నినాదాలు చేశారు. కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు దస్తయ్య, ప్రధాన కార్యదర్శి శేఖర్, సభ్యుడు ఎల్లప్ప, నారాయణ, శంకర్, బస్వరాజ్, కృష్ణయ్య, ఈశ్వరయ్య, రఘు, శ్రీనివాస్, నర్సింహులు, అశోక్ పాల్గొన్నారు.

మరికల్: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. మంగళవారం చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూల మాలతో నివాళులర్పించారు. వీరన్న, బసంత్, బుచ్చప్ప, చిన్నబాలు, శేఖర్, రామకృష్ణ, రామకృష్ణారెడ్డి, వెంకటేష్‌గౌడ్, పాల్గొన్నారు.

మక్తల్: ఐలమ్మ వర్ధంతి సందర్భంగా పట్టణంలో ఆమె చిత్రపటాకి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు.ఈ మేరకు.. మంగళవారం మండలంలోని రజక సంఘం అధ్యక్షుడు హన్మంతు ఆధ్వర్యంలో ఆమె వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడ: చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని రజక సంఘం అధ్వర్యంలో ఐలమ్మ చిత్రపటాన్ని ఉంచి నివాళులర్పించారు. ఈ మేరకు.. రజక సంఘం జిల్లా అధ్యక్షుడు కోతి చంద్రశేఖర్ మాట్లాడారు.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన వీర వనిత రజాకార్లను తరిమి కొట్టిన నిప్పు కనిక చాకలి ఐలమ్మ అని కొనియాడారు. మాదవరెడ్డి, అఖిలపక్ష నాయకులు పటేల్ నర్సింహులు, రహిమన్‌ఖాన్, రాంచంద్రయ్య, బాల్‌రాజు, నర్సింహులు, వెంకట్రాములు, శ్రీను, నారాయణ పాల్గొన్నారు.

నర్వ: రజాకార్లపై పోరాడిన చాకలి ఐలమ్మ అని రజక సంఘం జిల్లా నాయకులు విశ్రాంత జీహెచ్‌ఎం సంజన్న అన్నారు. మంగళవారం మండలంలోని చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంజన్న, జగన్నాథం, బాబు, మండల అధ్యక్షులు బొజ్జన్న, ఎర్రబుచ్చన్న, యాదేష్, రమేష్, గోపి, రాములు, రవి, శివ పాల్గొన్నారు.



నర్వలో ..

‘అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు’



సన్మానిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్: సమాజంలో ప్రతి వ్యక్తి పని చేసే వారికి గుర్తింపు తప్పనిసరిగా ఉంటుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం మండలంలోని రుద్రసముద్రంలో ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్‌ఎంగా పనిచేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా ఆయనను సన్మానం చేశారు. శ్రీనివాస్‌రెడ్డి దంపతులను శాలువాతో సన్మానం చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన ఏఆర్‌ఎం మినీఫంక్షన్ హాల్‌లో హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అంకితభావంతో పనిచేస్తే తప్పనిసరిగా గుర్తింపు ఉంటుందన్నారు. అనంతరం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు.. విద్యార్థులకు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ పింగలి శ్రీపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి, యాదగిరి, జనార్ధన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, రాంకిరణ్, వరుణ్, రాఘవరెడ్డి, వెంకట్‌రెడ్డి హన్మప్ప, వివేకానంద, తిరుపతి, రవీందర్, అనిల్‌గౌడ్ పాల్గొన్నారు.

నర్వ మండలాన్ని మక్తల్ సర్కిల్‌లో కలపాలి

నర్వ: మండలాన్ని మక్తల్ సర్కిల్ పరిధిలో కలపాలని ఎస్పీ యోగేష్ గౌతమ్‌ని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో కలిసి మంగళవారం మండల కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల సౌకర్యార్థం నర్వ పోలీస్‌స్టేషన్‌ను మక్తల్ సర్కిల్ పరిధిలో కలిపి ఇబ్బందులు లేకుండా చూడాలని వారు ఎస్పీని కోరినట్లు పేర్కొన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చెన్నయసాగర్, జిల్లా నాయకులు కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, వివేక్‌వర్ధన్‌రెడ్డి, నర్సింహారెడ్డి, శేఖర్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల ఆందోళన



డీఈఓ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న నాయకులు

నారాయణపేట రూరల్: డీఈఓ కార్యాలయం ఎదుట మంగళవారం మధ్యాహ్న భోజన కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. వీరికి మద్దతు తెలిపిన ఏఐటీయూసీ నాయకులు కొండన్న, వెంకటేష్ మాట్లాడుతూ.. సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని అమలు చేసే ఆలోచనను విరమించుకోవాలని, కార్మికులను రోడ్డుపై వేసేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడం సరికాదన్నారు. ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూ, బిల్లులు రాకపోయినా అప్పులు చేసి ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు సమయానికి భోజనం అందిస్తున్నారని, అలాంటివారిని నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి ఆదుకోవాలని అన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డీఈఓ ఎండీ అబ్దుల్ ఘని, మిడ్ డే మీల్స్ ఇన్‌చార్జి యాదయ్య శెట్టికి అందించారు. కార్యక్రమంలో నాయకులు జమీర్ అలీ, రేఖ, లక్ష్మి, పార్వతమ్మ, తాయమ్మ, రాజారెడ్డి, సాయమ్మ, అనిత, పద్మ, వెంకటమ్మ, అనురాధ పాల్గొన్నారు.

బీజేపీతోనే మహిళా సాధికారత



సభ్యత్వం ప్రారంభిస్తున్న లక్ష్మి

నారాయణపేట రూరల్: బీజేపీతోనే మహిళా సాధికారత సాధ్యమని ఆ పార్టీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ శ్యాం సుందర్ పిలుపు నిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ.. బీజేపీ దేశంలో అధికారంలోకి వచ్చాక మహిళా సంక్షేమం కోసం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. దాంతో మహిళలు ఆర్థిక, సామాజిక రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి తీసుకురావడం కోసం ముమ్మర సభ్యత్వం నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో మహిళా మోర్చా నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

విజయోత్సవ సభ కరపత్రాల విడుదల



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

మరికల్: మండలంలోని 21న టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన విజయోత్సవ సభను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు బాల్‌రాజ్, రామస్వామి అన్నారు. మండలంలోని రాకొండలో మంగళవారం విజయోత్సవ సభ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సూర్యచంద్ర కన్వెన్షన్ హాల్ జరిగే సభకు మండలంలోని అన్నిగ్రామాల నుంచి టీఎమ్మార్పీఎస్ నాయకులు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బాల్‌రాజ్, రామస్వామి, మాసన్న, రాఘవేంద్ర, వెంకటస్వామి, లక్ష్మన్న, రమేష్, హన్మంతు, రవి, అశోక్, కృష్ణ పాల్గొన్నారు.

ధన్వాడ: మండలంలోని మందిపల్లిలోని 21న టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన విజయోత్సవ సభను జయప్రదం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలరాజ్ అన్నారు. ఈమేరకు విజయోత్సవ సభ కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు.. సూర్య చంద్ర కన్వెన్షన్ హాల్ జరిగే సభకు మండలంలోని అన్నిగ్రామాల నుంచి టీఎమ్మార్పీఎస్ నాయకులు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాసన్న, రాఘవేందర్, వెంకటయ్య, తిరుపతయ్య, రాములు, కనకప్ప, రవి, వెంకటయ్య, రాఘవేందర్, నర్సింహులు, మణెమ్మ, దేవమ్మ, శారదమ్మ, లావణ్య, కనకమ్మ పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ



కోస్గి: దివ్యాంగులకు అవసరమైన ఉపకరణాల తయారి కోసం మంగళవారం దివ్యాంగుల వివరాల నమోదు శిబిరం ఏర్పాటు చేశారు. జిల్లా మహిళా, దివ్యాంగులు వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అలింకో స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఏర్పాటుచేసిన ఈ శిబిరంలో పలువురు దివ్యాంగులు పాల్గొని తమ వివరాలు నమోదు చేసుకున్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 40మంది దివ్యాంగులు తమ వివరాలు నమోదు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.

వైభవంగా పోచమ్మ బోనాలు



బోనాలతో వెళ్తున్న భక్తులు

మరికల్: మండలంలోని జిన్నారం గ్రామస్తులు మంగళవారం వైభవంగా పోచమ్మ బోనాల ఉత్సవాలను నిర్వహించారు. ఈ మేరకు.. అమ్మవారి ఆలయాన్ని విద్యుత్ కాంతులతో అలంకరించారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు.

మన్యం ప్రసాద్‌కు నివాళి

కృష్ణా: మండలంలోని హిందుపూర్‌లో మంగళవారం కేఎస్‌పీఎస్ ఆధ్వర్యంలో మన్యం ప్రసాద్‌కు నివాళులర్పించారు. ఈ మేరకు..ఆ సంఘం నాయకుడు కృష్ణా మాట్లాడారు.. ఆయన ఆశయాల సాధనకు తాము పోరాడుతూ ఆయనకు నివాళులు అర్పించినట్లు తెలిపారు. ఆ సంఘం మండల నాయకులు పాల్గొన్నారు.